



మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ.గఫూర్

జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

- పశ్చిమ ప్రాంత అభివద్ధికి నాంది - పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి - ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- పతాకావిష్కరణ చేసిన మంత్రి బుగ్గన - ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. పశ్చిమ ప్రాంతం నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతుండేదని, ఇప్పుడు ఆదోని ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ద్వారా ఆ ప్రాంత అభివృద్ధికి నాంది పలికినట్లు వెల్లడించారు. మంగళవారం కర్నూలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎస్‌పి జి.కృష్ణకాంత్ జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్యలు పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆర్థికమంత్రి ఎగరవేసి వందనం చేశారు. మంత్రి ,జిల్లా కలెక్టర్, ఎస్‌పితో కలిసి కవాతు వాహనం నుండి సాయుధ దళ విన్యాసాలను పరిశీలించారు. ఎఆర్, సివిల్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, హోమ్ గార్డ్స్, ఫైర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను ఘనంగా మంత్రి సన్మానించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థ తెచ్చిందన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో భారీ పరిశ్రమలో నెలకొల్పి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతుల సంక్షేమానికి నిధులను ఖర్చు పెడుతున్నామన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలలను, కళాశాలలను, హాస్టళ్లను అభివద్ధి చేసి మెరుగైన విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా అభివృద్ధికి అవసరమై నిధులను కేటాయించి మరింత ముందంజలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.


జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంత్రి బుగ్గన, కలెక్టర్ సృజన, ఎస్పీ కృష్ణకాంత్

దేశభక్తి గీతాలతో చిన్నారుల ప్రదర్శన

దేశభక్తి గీతాలతో విద్యార్థులు చేపట్టిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర పోరాటానికి సంబంధించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. నృత్య ప్రదర్శన ఇచ్చిన పాఠశాల విద్యార్థులకు మంత్రి బుగ్గన , కలెక్టర్ ,ఎస్‌పి బహుమతులను అందజేసి అభినందించారు.


రైతురథం శకటాన్ని ప్రదర్శిస్తున్న అధికారులు

11 ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 11 ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ విద్యాశాఖలకు సంబంధించిన శకటాలకు ఉత్తమ శకటాల ఎంపిక చేసి ఆ శాఖలకు చెందిన ఉన్నతాధికారులకు బహుమతులను మంత్రి, కలెక్టర్ అందజేశారు

ఆకట్టుకున్న స్టాల్స్ : జిల్లాలోని ఆయా ప్రభుత్వ శాఖల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ ప్రత్యేకంగా ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ప్రదర్శనలో 15 శాఖలకు చెందిన స్టాల్స్ ప్రదర్శించారు. అనంతరం ప్రభుత్వానికి మెరుగైన సేవలదించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను మంత్రి అందచేశారు.. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ బుట్టా రేణుక, స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలు, విద్యార్థులు, ప్రజలు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


స్పోర్ట్స్ అథారిటీ సిఇఒ


డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి


డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి


స్పెషల్ కలెక్టర్ మల్లికార్జునుడు


డిఇఒ రంగారెడ్డి


ప్రశంసాపత్రం అందుకుంటున్న డిఆర్ఒ నాగేశ్వరరావు

మరో స్వాతంత్ర్య పోరాటం అవసరం

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ.గఫూర్

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

ప్రజలందరికీ కూడు, గుడ్డ, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు దక్కాలన్నా ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలన్నా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మరోస్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ.గఫూర్ పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి కర్నూలు ఇందిరా గాంధీ నగర్‌లో సిఐటియు న్యూ సిటీ కమిటీ, పిఎన్ఎం కమిటీల ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆట, పాట, మాట కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 7 గంటల నుంచి 12 గంటల వరకు ప్రజానాట్యమండలి కళాకారులు ఆటపాటలతో అత్యంత వైభవంగా సంబరాలు జరిగాయి. ఈకార్యక్రమానికి సిఐటియు న్యూ సిటీ నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు అధ్యక్షతవహించారు. జాతీయ జెండాను గఫూర్ జెండాను ఆవిష్కరించారు. ఎంఏ గఫూర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించడానికి భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, అల్లూరిసీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, గాంధీ మహాత్ముడు మరెందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేసి బ్రిటిష్ వాళ్ళని తరిమి కొట్టి ఈ దేశానికి స్వాతంత్రాన్ని సాధించారు. దేశానికి స్వాతంత్రం వస్తేఅందరికీ తిండి, ఇల్లు, ఉపాధి, విద్య, వైద్యం, సాగుభూమి అందుతుందని ఆశించారన్నారు. గడిచిన 76 ఏళ్ల పాలించిన ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం గురించి ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజల ఆశలను అడియాశలు చేశారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గడచిన తొమ్మిదేళ్ల కాలంలో బారత దేశ ప్రజలను ఆకలి చావులకు గురిచేస్తూ, కుల, మతాన్ని అడ్డం పెట్టుకొని ఐక్యంగా ఉన్న ప్రజల మధ్యన చిచ్చు పెట్టి విచ్ఛిన్నం చేస్తుందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో రెండు జాతుల మధ్య చిచ్చుపెట్టి మారణకాండను సృష్టిస్తూ మహిళలను నగ్నంగా నడివీధుల్లో నడిపిస్తున్నా చలనం లేని ఈ ప్రధానమంత్రికి పాలించే అర్హత ఉందా అని ఆలోచించాలని ప్రజలను కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ కారు చౌకగా కార్పొరేటు శక్తులైన అదాని, అంబానీలకు అప్పచెబుతున్నారన్నారు. భారతదేశ సంపదంత కూడా కేవలం 110 మందికార్పొరేట్లచేతుల్లో పోగయి ఉందన్నారు. సాధారణ ప్రజల యొక్క సగటు మనిషి రోజు వారి ఆదాయం రూ.30 మించడం లేదని, కేంద్ర ప్రభుత్వమే అధికారికంగా ప్రకటించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపైఏమాత్రం జాలి,దయలేకుండా పెట్రోలు, డీజిల్, గ్యాస్,కరెంటు చార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ఆకలి చావులకు గురి చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను హరిస్తూ 44 లేబర్ కోడ్లను నాలుగు కోడ్లు గా చేసి యజమానులకు అనుకూలంగా చట్టాలను మార్చేస్తున్నదన్నారు. పాలకుల దుర్మార్గాలను ఎదిరించేందుకు మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. శ్రమదోపిడీ ఉన్నంతకాలం ఈ దేశంలో సమ సమాజాన్ని నిర్మించలేమన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈదేశంలోకులం , మతం,ఉన్నంతకాలం అసమానతలు తొలగిపోవని, ఆర్థిక సమానత్వం రాదన్నారని తెలిపారు. రాజ్యాంగ పీటికను చదివి ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు, అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, మహిళా సంఘం రాష్ట్రనాయకురాలు పి.నిర్మల, సిపిఎం నగరకార్యదర్శి టి.రాముడు, పిఎన్ఎం జిల్లా నాయకులు లోకేష్ లు మాట్లాడారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, సిఐటియు నగర ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్వర్లు, ఎస్. మొహమ్మద్ రఫీ, రామకృష్ణ, మహిళా సంఘం నగర కార్యదర్శి కె.అరుణ, సుజాత, ఇందిరా గాంధీనగర్ శాఖకార్యదర్శిశంకర్, కెవిపిఎస్ నగరకార్యదర్శి భాస్కర్, జిల్లానాయకులు రోశయ్య, ప్రజానాట్యమండలి జిల్లానాయకురాలు చిట్టెమ్మ, ఏలియా, బతకన్న, అనిత పాల్గొన్నారు.

సూర్జిత్ భవన్ ముందు ఆట, పాట,మాట

మతోన్మాదం, కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ దేశాయ్ కోరారు. సిఐటియు, పిఎన్ఎం,కెవిపిఎస్, అవాజ్, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు బసవరాజు అధ్యక్షతన 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని స్వాగతిస్తూ 14 రాత్రి 9 గంటల నుండి 12:30 వరకు ఆట, పాట, మాటలతో సమర సాంస్కృతిక కార్యక్రమాన్ని పిఎన్ఎం నగర ప్రధాన కార్యదర్శి రాంబాబు టీం , జోహారాపురం పిల్లల ఆటపాటలతో కర్నూలు ఓల్డ్ సిటీలో సూర్జిత్ భవన్‌లో నిర్వహించారు. గౌస్ దేశాయ్, సిఐటియు నగర ఉపాధ్యక్షులు రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి మారెళ్ళ విజయ్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, ఆవాజ్ నగర ప్రధాన కార్యదర్శి షరీఫ్ లు పాల్గొని మాట్లాడారు.


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్

బాల్యం..బడికి దూరం

- అధికమైన బడి బయట చిన్నారులు
- కానరాని ప్రయోజనం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

బాల్యం బడికి దూరమవుతోంది. ఎంతోమంది చిన్నారులు చదువుకు దూరంగా ఉంటు న్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వారిని పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనిపై పలు మార్లు జిల్లా కలెక్టర్లు సమీక్షలూ నిర్వహించారు. అయినా ప్రయోజనం కానరావడం లేదు...

కర్నూలు జిల్లాలో ఇప్పటివరకు 5,409 మంది పిల్లలు బడికి దూరంగా ఉన్నట్లు అధికా రులు లెక్కలు తేల్చారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని వాలంటీర్ల ద్వారా వారిని గుర్తించారు. వీరి ఇంటి సమీపంలోని బడుల్లో చేర్చాలని ప్రభుత్వం నుంచి జిల్లా విద్యాశాఖకు ఆదేశాలు అందాయి. అయినా ప్రయోజనం కనిపించడం లేదు. కర్నూలు జిల్లాలో మండలాల వారీగా పరిశీలిస్తే కర్నూలు నగరంలో అత్యధికంగా 1,258 మంది పిల్లలు బడి బయట ఉండటం గమనార్హం. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటం ప్రధాన కారణమైతే, తల్లిదండ్రులు నిరక్షరాస్యులు కావడం మరో కారణమని సర్వేలో వెల్లడైంది. దీంతోపాటు సమాజంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు చిన్నారుల చదువుపై ప్రభావం చూపుతున్నాయని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయడంతో పాటు చదువుకోవడంతో కలిగే లాభాలను శివారు ప్రాంతాలు, పేద కుటుంబాలు నివాసముంటున్న ప్రదేశాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ఉందని అధికారులు సూచనలు ఇచ్చినట్లు సమాచారం. కర్నూలు జిల్లాలోని బడుల్లో ఐదో తర గతి చదివి ఆరో తరగతిలో చేరకుండా దూరంగా ఉన్న విద్యార్థులు 2345 మంది ఉన్నారు. ప్రాథమి కోన్నత స్థాయిలో 8వ తరగతి పూర్తి చేసుకొని ఉన్నత పాఠశాలలోని 9వ తరగతిలో 1,065 మంది చేరలేదని అధికారులు గుర్తించారు.




ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలంయలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న డాక్టర్ భరత్

వామపక్షాలతోనే దేశానికి భవిష్యత్తు

ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ భరత్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వామపక్షాలకు భవిష్యత్తు లేదని కొందరంటున్నారని , వామపక్షాలకు భవిష్యత్తు లేకుంటే దేశానికే భవిష్యత్తు లేనట్లని ప్రముఖ ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ భరత్ అన్నారు. సాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తికర్నూలు ఎడిషన్ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎడిషన్ ఇన్‌చార్జి పానుగంటి చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆమన మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక ప్రపంచంలో కమ్యూనిస్టు పార్టీల ప్రభావం ఉండటంతో అప్పటి పాలకులు సామ్యవాద విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నం చేశారన్నారు. కార్మికులచేతిలోకి అధికారం రానివ్వకుండా అప్పట్లో కొన్ని పెద్ద పరిశ్రమలు , ప్రాజెక్టులు నిర్మించారన్నారు. ఉత్పత్తి సాధనాల అభివృద్ధికి కొద్దపాటి కృషి జరిగిందన్నారు. ఆతరువాత క్రమంలో రష్యాలో సోషలిజం పడిపోయాక సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేస్తున్నారన్నారు. పెట్టుబడి దారులకు అనుకూల విధానాలను అనుసరిస్తూ సామాన్యులను కష్టాల పాలు చేస్తున్నారన్నారు. మనతో పాటు స్వాతంత్ర్యం సంపాదించుకున్న చైనా ఉత్పత్తిసాధనాల పెంపునకు ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. పెట్టుబడి దారులతో రాజీపడి ప్రపంచీకరణ విధానాలను అనుసరిస్తూనే ఉత్పత్తిరంగంలో గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. మనదేశంలో ప్రశ్నించే కమ్యూనిస్టులలో ఐక్యత లోపించి బలహీన పడటంతో మన దేశ పాలకులు సహజసంపదను దోచుకుని ఇతరదేశాలకు పారిపోయే అవలక్షణాలను అనుసరిస్తున్నారని అన్నారు. ప్రజలు మతం మత్తులో కొట్టుకుంటున్నారన్నారు. మనమిప్పుడు బందిపోటు దొంగల పాలనకింద ఉన్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించే వారు ఐక్యం కావాలని దేశ భవిష్యత్తుకోసం ప్రజలు ఐక్యమత్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహా మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం సాగిన తీరును వివరించారు. కార్మికులు, రైతులు, యువకులు , కళాకారులు సాగించిన జాతీయోద్యమ చరిత్రను వివరించారు. ఎడిషన్ కమిటీ సభ్యులు ఎం.మంగయ్య , ఎం.రాజు , సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు నగరంలోని పలు ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సిఐటియు ఆధ్వర్యంలో శరీన్ టిసి.లక్ష్మమ్మ కుట్టు శిక్షణ కేంద్రంలో జాతీయ జెండాను ఎగురవేశారు.

దళిత,గిరిజన రక్షణ యాత్రకు తరలి రావాలి

ప్రజాసంఘాల సదస్సులో వక్తలు పిలుపు

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

దేశంలోనే కాదు రాష్ట్రంలో కూడా దళిత, గిరిజనుల పైన, అల్పసంఖ్యాక వర్గాల పైన సామాజిక వివక్షకు తోడు ఆర్థిక వివక్షను కొనసాగిస్తూ ఆధిపత్య వర్గాలు దళితులపై అణచివేతను కొనసాగిస్తున్నాయని సదస్సులో పాల్గొన్న వక్తలు విమర్శించారు. మంగళవారం కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో కెవిపిఎస్, వ్యకాసం, సిఐటియు, ఆర్‌విఎస్ సంఘాల ఆధ్వర్యంలో 77 సంవత్సరాల స్వాతంత్ర్యం–దళిత గిరిజనుల అభివృద్ధి పట్ల పాలకుల వైఖరి అనే అంశం పైన సదస్సు నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్‌జి.కృష్ణ, వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు కె.వెంకట్రాముడు అధ్యక్షతన జరిగిన సదస్సును ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ , ఆర్‌విఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కెవి నారాయణ, ఎండి ఆనంద్ బాబు, సి.గురు శేఖర్ మాట్లాడారు. సంవత్సరానికోసారి ఆగస్టు 15న సంబరాలు చేసుకోవడం తప్ప, దళిత, గిరిజన, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన మూడు సంవత్సరాలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వాన రాజ్యాంగాన్ని రాసుకొని 73 సంవత్సరాలుగా అమలు చేస్తూ వస్తున్నప్పటికీ పాలకుల పుణ్యాన నేటికీ అంటరానితనం అలానే కొనసాగుతోందన్నారు. వీటికి తోడు దళిత గిరిజనులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు నిత్య కృత్యమయ్యాయన్నారు. ఇలాంటి సామాజిక వివక్ష ఒకవైపు ఒక ఎత్తు అయితే.. పాలకులను అండగా చేసుకున్న ఆధిపత్య వర్గాలు ఎదిగే దళితులను నిర్ధాక్షన్యంగా అణచి వేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లకు పాతరేసేలా ప్రభుత్వ రంగాన్నంతా తెగనమ్మి, రిజర్వేషన్లు లేకుండా చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 98 డిఎస్‌సి ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించకుండా కేవలం ఆధిపత్య వర్గాలకే ఉద్యోగాలన్నిటిని కట్టబెట్టిందన్నారు. కొత్తగా కేటాయించిన మెడికల్ కళాశాలల సీట్లలో సైతం రిజర్వేషన్లను ఎత్తేయించి, కోట్లు పెట్టి మెడిసిన్ విద్యను కొనుక్కోమని చెబుతోందన్నారు. ప్రభుత్వం పంచిన ఎకరా రెండు ఎకరాల అసైండ్ భూమిని కూడా, అమ్ముకునేందుకు ఆర్డినెన్స్‌ను తీసుకొని వచ్చి అన్యాక్రాంతం చేసుకున్న గద్దల చేతికి తాళాలిస్తోందన్నారు. కులం, మతం, ప్రాంతం, లింగం పేరుతో విభజనలు సృష్టించి, ఆధిపత్య కార్పొరేట్లకు లాభాలు కట్ట పెడుతూ అల్పసంఖ్యాక వర్గాలను మరింత అధమ స్థాయికి నెడుతున్న పాలకవర్గాల చెరనుండి దళిత గిరిజనులను రక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా దళిత రక్షణ యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. అన్ని రకాల సామాజిక శక్తులు ఈ ఉద్యమానికి సహకరించాలని వారు కోరారు. సదస్సులో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు మామిడికాయల రాజు, ఎం.భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ చక్రపాణి, ఆర్.రమణ, చిన్న రోశన్న, నాగరాజు, రాజా రమేష్, రామాంజనేయులు, ప్రకాశం, దిలీఫ్, ఆవులకృష్ణ, వెంకటస్వామి, మదన గోపాల్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జయమ్మ, శేషాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాల మండల కార్యదర్శులు గోపాల్, హుస్సేనయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు


సదస్సులో మాట్లాడుతున్న సిఐటియు అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ


మహాశక్తి చైతన్య రథాన్ని ప్రారంబిస్తున్న టిజి.భరత్

టిడిపితోనే సంక్షేమం, అభివృద్ధి

మహాశక్తి చైతన్యం రథం ప్రారంభించిన టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అభివృద్ధి, మహిళా సంక్షేమ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ కర్నూలు ఇన్చార్జి టిజి. భరత్ అన్నారు. మంగళవారం కర్నూలు మౌర్య ఇన్ లోని ఆయన కార్యాలయం ఎదుట మహాశక్తి చైతన్య రథాన్ని ఆయన మహిళలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టిజి.భరత్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వస్తే మహిళలకు అన్నివిధాలా మేలు జరుగుతుందన్నారు. చంద్రబాబు మొదటి విడత మేనిఫెస్టోలో మహిళల కోసం తీసుకొచ్చిన పథకాలను వివరించారు. మహాశక్తి చైతన్య రథం ద్వారా ప్రజల్లోకి ఈ మేనిపెస్టోను బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థికంగా చేయూత అందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రజలందరి భవిష్యత్తు మారుతుందన్నారు. మహిళలు వాడవాడలా తిరిగి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీనివాసమూర్తి, మహిళా నేతలు ముంతాజ్, సంజీవలక్ష్మి, మారుతీశర్మ, రాజ్యలక్ష్మి, శాంతమ్మ, విజయలక్ష్మి, సౌభాగ్యమ్మ, మున్ని, పద్మావతమ్మ, హయత్, కార్యకర్తలు పాల్గొన్నారు.


త్రిపుల్ ఐటి డిఎంలో డెరెక్టర్ సోమయాజులు , తదితరులు

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని పలు ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలకు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు. మహాత్మా గాంధీ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించారు.

రాయలసీమ వర్సిటీలో : రాయలసీమ యూనివర్సిటీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను వైస్ ఛాన్సర్ ఎ. ఆనందరావు ఎగురవేశారు.రిజిస్టార్ బాయి నేని శ్రీనివాసులు, రెక్టార్ సివికృష్ణారెడ్డి, ప్రిన్సిపల్స్ ఎన్‌టికె. నాయక్, ఆయా విభాగాల హెచ్‌ఒడి లు, అధ్యాపక , బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


క్లస్టర్ వర్సిటీలో : కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీలో జాతీయ పతాకాన్ని వర్సిటీ విసి సాయి గోపాల్ ఎగరవేశారు. స్వాతంత్ర సమరయోధులకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టార్ శ్రీనివాసులు, సిల్వర్ జూబ్లీ, కెవిఆర్ , ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ వివి సుబ్రహ్మణ్య కుమార్, ఇందిరశాంతి, హేమంత్ కుమార్, బోధన బోధనే తర సిబ్బంది పాల్గొన్నారు..

ట్రిపుల్ ఐటీ డిఎంలో : నగర శివారులో జగన్నాథ్‌గట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటిడిఎం విద్యాసంస్థలో కూడా స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆ సంస్థ డైరెక్టర్ డివిఎల్ఎన్. సోమయాజులు ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు.రిజిస్ట్రార్‌తో పాటు ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రవీంద్ర విద్యాసంస్థల్లో : రవీంద్రా విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య జాతీయ పతాకావిష్కరణ చేశారు. రవీంద్ర విద్యానికేతన్ ప్రైమరీ విభాగంలో అతిథిగా జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల హ్యుమానిటీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ శశి కుమార్ హాజరయ్యారు. రవీంద్ర ఐసి విభాగంలో రవీంద్ర విద్యాసంస్థల అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ , రవీంద్ర విద్యానికేతన్ హైస్కూల్ విభాగంలో రవీంద్ర విద్యా సంస్థల వైస్ చైర్మన్ జి.వంశీధర్ ,రవీంద్ర రెసిడెన్షియల్ పాఠశాల లో డాక్టర్ గిరిధర్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

నారాయణ విద్యాసంస్థల్లో : నారాయణ విద్యా సంస్థల కోర్‌డీన్ పి.లింగేశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించారు.

సాయి సుబ్బయ్య రవీంద్ర పాఠశాలలో: నగరంలోని స్థానిక మాధవినగర్‌లో సాయి సుబ్బయ్య రవీంద్ర పాఠశాలలోకరస్పాండెంట్ పిబివి. సుబ్బయ్య జాతీయ పతాకాన్ని ఎగరవేసి మహాత్మా గాంధీ , డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లకు నివాళులర్పించారు. పాఠశాలలో వసంతపంచమి వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు.


జెండాకు గౌరవవందనం చేస్తున్న జి.పుల్లయ్య

ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

- యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప

ప్రజాశక్తి - ఆదోని


మాట్లాడుతున్న గాదిలింగప్ప

ఆదోనిలోని ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.గాది లింగప్ప డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోనిలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఆదోని డివిజన్ పరిధిలోని ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల సంగతి ఎమో గానీ ఉన్న ఎస్‌జిటి పోస్టులను బ్లాక్ చేయడంతో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందన్నారు. కొన్ని పాఠశాలలు ఏకోధ్యాయ పాఠశాలలుగా మారాయన్నారు. పెద్దకడబూరు మండలంలోని చిన్నతుంబలం ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల, ఆదోని మండలం హనవాల్, కౌతాళం మండలం కుంటనహాల్‌లోని ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయులు బోధిస్తున్నారని తెలిపారు. ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. నాయకులు షేకన్న, పెద్దయ్య, రాజహుస్సేన్, మల్లయ్య, రాముడు, సుధాకర్, కృష్ణుడు, జనార్ధన్, గంగాధర్ పాల్గొన్నారు.

మాజీ సైనికులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

- డిఫెన్స్ వెటర్నస్ ఆర్గనైజేషన్ జాతీయ కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఆలూరు


మాట్లాడుతున్న జాతీయ కార్యదర్శి శ్రీనివాసులు

మాజీ సైనికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని డిఫెన్స్ వెటర్నస్ ఆర్గనైజేషన్ జాతీయ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆలూరులోని మాజీ సైనిక ఉద్యోగుల కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాజీ సైనికులకు ప్రభుత్వం ఇచ్చిన భూములు కబ్జాకు గురవుతున్నాయన్నారు. ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో మాజీ సైనికుల పార్టీని స్థాపించామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎపిలో 175 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. దేశసేవ చేసి విధి నిర్వహణలో మృతి చెందిన కుటుంబాల్లోని మహిళలకు వయస్సును పరిగణనలోకి తీసుకొని మహిళ పోలీసులుగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఆలూరులో మాజీ సైనిక ఉద్యోగి మహేష్ భూమిని ఆక్రమించుకున్న వారిపై, వారికి మద్దతుగా ఉన్న వారిపై కూడా కేంద్రానికి ఫిర్యాదు చేశామన్నారు. మాజీ సైనిక ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు ఎస్‌బి.శ్రీనివాసులు, అధ్యక్షులు శివ ప్రసాద్, రామచంద్ర, గోపాల్, బాలు, బసవరాజు, రంగ స్వామి, మహేష్, మహిళ సభ్యులు కమలమ్మ పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో
స్కాలర్‌షిప్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని రౌడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ చెక్కులను పంపిణీ చేశారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం కెనరా బ్యాంకు కౌతాళం బ్రాంచి సోషల్ రెస్పాన్సిబులిటీ ద్వారా విద్యా జ్యోతి పథకం కింద 5, 6, 7వ తరగతుల్లో టాపర్లకు రూ.2500, 8, 9వ తరగతుల్లో రూ.5 వేల చెక్కులను బ్యాంకు మేనేజర్ మల్లికార్జున అందజేశారు. వైసిపి నాయకులు పాండురంగారెడ్డి, సోమిరెడ్డి మాట్లాడుతూ... బాగా చదువుతున్న విద్యార్థులకు కెనరా బ్యాంకు వారు ప్రోత్సాహకాలు అందించడం సంతోషించదగ్గ విషయమన్నారు.


విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేస్తున్న సిబ్బంది

మాట నిలుపుకున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మరోసారి ఇచ్చిన మాటను నిలుపుకున్నారు. గతేడాది డిసెంబర్ 29, 30, జనవరి 3, 4న మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో వైసిపి నేత వై.ప్రదీప్ రెడ్డితో కలిసి 'గడపగడపకు మన ప్రభుత్వం'లో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతున్న సమయంలో ప్రజలు బంగారమ్మవ్వ గుడి వద్ద పైగేరి వారు తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే, ప్రదీప్ రెడ్డి దృష్టికి తెచ్చారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హామీ ప్రకారం నూతనంగా పైపులైన్ వేయడమే కాకుండా కుళాయి ఏర్పాటు చేసి కుళాయిల ద్వారా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకున్నారు. మంగళవారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వేద స్వరూపతో కలిసి రూ.5.67 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన కుళాయిలను ప్రారంభించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో డ్రెయినేజీ కాలువలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా రూ.16 లక్షలతో కాలువల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు పలువురు నాయకులు పోటాపోటీగా పూలమాలలు వేసి సన్మానించారు. ఎస్ఐ కిరణ్, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, జడ్‌పిటిసి మజ్జిగ గోవిందమ్మ, సర్పంచి మేకల సుజాత, ఎంపిటిసి మజ్జిగ నర్సమ్మ, కోసిగి జయలక్ష్మి పాల్గొన్నారు.


కుళాయిలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


వేలంపాటలు నిర్వహిస్తున్న అధికారులు

తంగరడోణలో టెంకాయల వేలం

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని తంగరడోణ గ్రామంలో చింతలముని స్వామి ఆలయ ఆవరణలో ఆలయ ధర్మ కర్త పి.పార్వతి ఆధ్వర్యంలో మంగళవారం వేలంపాటలు నిర్వహించారు. ఈనెల 25, 26, 27న చింతలముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాల్లో భాగంగా తంగరడోణ గ్రామంలో టెంకాయల వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇద్దరు పోటీదారులు పాల్గొనగా పాట పోటాపోటీగా సాగింది. ఆస్పరి గ్రామానికి చెందిన సంజన్న రూ.2.02 లక్షలకు వేలం పాడి దక్కించుకున్నారు. గతేడాది రూ.1.96 లక్షలు పలికిందన్నారు. మాజీ సర్పంచి గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు సీతారామి రెడ్డి, వెంకన్న, పులికొండ, రంగన్న, దస్తగిరి, వెంకటేష్, కృష్ణమూర్తి, శివప్ప, రంగముని, నల్లన్న, తిక్కయ్య పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు : ఎస్ఐ

ప్రజాశక్తి - ఆస్పరి

ఉత్తమ సేవలతోనే ఉద్యోగికి జీవితంలో గుర్తింపు వస్తుందని ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ముత్తుకూరు మహిళా కానిస్టేబుల్ రూప దేవికి ఎస్పీ కృష్ణకాంత్ చేతులమీదుగా ఉత్తమ మహిళా కానిస్టేబుల్ అవార్డు అందించారు. అవార్డు అందుకున్న రూపదేవిని పోలీసు సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.


ఎస్పీ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న రూప దేవి

చదువుతోనే విద్యార్థులకు మనుగడ

- బ్యాంకు మేనేజర్లు నయాంతుల్లా, రవి


విద్యార్థులకు నగుదును అందజేస్తున్న బ్యాంకు మేనేజర్లు

ప్రజాశక్తి - చిప్పగిరి

చదువుతోనే విద్యార్థులకు మనుగడ, పరిజ్ఞానం పెరుగుతుందని చిప్పగిరి కెనరా బ్యాంకు మేనేజర్లు నయాంతుల్లా, రవి తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిప్పగిరి ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులకు రూ.17,500 నగదు బహుమతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంచి ఫలితాలు సాధించాలంటే విద్యార్థుల్లో పోటీతత్వం పెంచాలని తెలిపారు. చిప్పగిరి ఉన్నత పాఠశాలలో చదువుతున్న చందు, గీతామాధురి, అనితకు ఒక్కొక్కరికి రూ.5 వేల ప్రకారం నగదు బహుమతి, జిఎస్.షర్మిల అనే విద్యార్థికి రూ.2500 అందించారు.

ఉత్తమ సేవలకు అవార్డు

ప్రజాశక్తి - ఎమ్మిగనూర్ రూరల్

మండలంలో ఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్న కె.నరసప్ప ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో జిల్లాలోనే ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ కమ్ అకౌంట్ అసిస్టెంట్ అవార్డును రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన, కలెక్టర్ ఆధ్వర్యంలో డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నరసప్పకు ఉపాధి కూలీలు, రైతులు అభినందనలు తెలిపారు. ఎంపిడిఒ డి.బంగారమ్మ, ఎపిఒ ఎ.విజయమోహన్ హర్షం వ్యక్తం చేశారు.


అవార్డు అందుకుంటున్న నర్సప్ప


అవార్డు తీసుకుంటున్న ఎంపిహెచ్ఎస్ఎఫ్ విజయలక్ష్మి

వెంకటలక్ష్మికి ఉత్తమ తహశీల్దార్‌గా అవార్డు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోని తహశీల్దార్‌గా పనిచేస్తున్న వెంకటలక్ష్మీ ఉత్తమ తహశీల్దార్‌గా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా మంగళవారం ప్రశంసాపత్రం అందుకున్నారు. పెద్దహరివాణం పిహెచ్‌సి పరిధిలో విధులు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఉత్తమ సూపర్‌వైజర్‌గా అవార్డు అందుకున్నారు. ఎఎన్ఎంలు పుష్పలత, లక్ష్మీ, విజయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి కృష్ణవేణి, ఆశావర్కర్లు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థి అదృశ్యం - కేసు నమోదు

ప్రజాశక్తి - దేవనకొండ



మండలంలోని గద్దెరాళ్ల గ్రామానికి చెందిన 8వ తరగతి విద్యార్థి చదువుతున్న ఈడిగ అజయ్ అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు... గ్రామానికి చెందిన ఈడిగ నారాయణ కుమారుడు అజయ్ దేవనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. సోమవారం పాఠశాలకు వచ్చిన విద్యార్థి తిరిగి ఇంటికి వెళ్లలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికారు. విద్యార్థి ఆచూకీ లభించకపోవడంతో ఎక్కడికి వెళ్లాడని భయాందోళనకు గురయ్యారు. విద్యార్థి అదృశ్యంపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఐకి ఉత్తమ సేవా అవార్డు


అవార్డు అందుకున్న ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కర్నూలు నగరంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేతులమీదుగా ఎస్పీ కృష్ణకాంత్ సమక్షంలో అవార్డు

సేవకు పురస్కారం...

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణం పురోగతి కోసం దీర్ఘకాలం ఒకే రంగంలో అహర్నిశలు కృషి చేసిన వారిని సన్మానించడం శుభపరిణామని ముస్లిం మతపెద్ద ఖాజీ అల్తాఫ్ హుస్సేన్ కొనియాడారు. మంగళవారం పట్టణంలోని ఎస్‌కెడి కాలనీ సంస్కృతి ఫంక్షన్ హాలులో ఆదోని లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు ఖాజీ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడారు. బహు సాంప్రదాయాలకు ఆదోని పుట్టినిల్లు లాంటిదని తెలిపారు. అలాంటి ప్రాంతం అభివృద్ధి కోసం ఒకే రంగంలో ఉండి సేవ చేసిన వారిని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ... సన్మాన గ్రహీతల జీవితం ఆదోని ప్రజలకు ఆదర్శనీయమన్నారు.


పుర ప్రముఖులను సన్మానిస్తున్న నిర్వాహకులు

ప్రజా జీవితం, విద్య, వైద్య, న్యాయశాఖ, జర్నలిజం, వ్యాఖ్యాత రంగాల్లో దీర్ఘకాలికంగా ఉత్తమ సేవలు అందించిన వారిని పూలమాల, శాలువాతో సన్మానించడం నిర్వాహకుల సేవ గుణానికి నిదర్శనమన్నారు. డాక్టర్ వినయ్, పారిశ్రామిక వేత్త విట్టా రమేష్, సీనియర్ న్యాయవాది గోవర్ధన్ దేశాయ్, దేవి నర్సింగ్ హోమ్ డాక్టర్ కృష్ణదేవరాయ, కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, ఫైత్ హోం నిర్వాకులు రెవరెండ్ పాస్టర్ డానియల్ ప్రేమ్ కుమార్, వ్యాపారవేత్త రాయచోటి సుబ్బయ్య, సీనియర్ జర్నలిస్టు ప్రసాద్, గవర్నమెంట్ మాజీ ప్రిన్సిపల్ అరిపుల్లా నౌమని, సన్మానం పొందిన వారిలో ఉన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ మజార్ హమద్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అను, కాంగ్రెస్ నాయకులు నీలకంఠప్ప, అప్సర్ బాష, మనియార్, అవ్వ బ్యాంకు మేనేజర్ మురళీ, హెచ్ఎం హాలీం సిద్ధిక్, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ నియాజ్ అహ్మద్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

మహాత్ముల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం...

- అమరవీరుల సేవలు మరువలేనివి
- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


మంత్రాలయంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మహాత్ముల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్య ఫలాలు అని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని తుంగభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వైబిఆర్ కిడ్స్ పాఠశాలలో, మంచాల సహకార సంఘం వద్ద, ఎంపిడిఒ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధి హామీ చట్టం కింద 'నా మట్టి... నా దేశం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడారు. తుంగభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన కుమార్తె చదివి ఎల్ఎల్‌బి పూర్తి చేశారని తెలిపారు. ప్రస్తుతం ఇద్దరు విద్యార్థులు అగ్నివీర్, మరో విద్యార్థి పోస్టల్ మేనేజర్‌గా ఎంపికయ్యారని చెప్పారు. కౌతాళం మండల విద్యార్థిని అమెరికాకు వెళ్లేందుకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాగునీటి కొరత ఉందని, త్వరలోనే పైపులైన్ వేయాలని సర్పంచి భీమయ్యను ఆదేశించారు. అనంతరం పలు కార్యక్రమాల్లో ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎస్ఐలు వేణుగోపాల్ రాజు, కిరణ్, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఎంఇఒలు మోహినుద్దీన్, రాగన్న, ఎంపిడిఒ మణిమంజరి, ఎపిఒ తిమ్మారెడ్డి, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి, ఉప సర్పంచి హోటల్ పరమేష్, విద్యా కమిటీ ఛైర్మన్ సబ్ జలి, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, నాయకులు జనార్దన్ రెడ్డి, గోరుకల్లు కృష్ణస్వామి, శివ కుమార్, జగదీష్ స్వామి, రామకృష్ణ, రవి ఆచారి, బద్రినాథ్ శెట్టి, శంకర్ స్వామి, వడ్డె నారాయణ, వెంకట రెడ్డి, బొంబాయి శివ, అమిన్ బాషా, వీరారెడ్డి, భాస్కర్, అబ్రహాం, కయ్యూన్, రాజు, సల్మాన్ పాల్గొన్నారు. స్థానిక రామచంద్ర నగర్ కాలనీలోని తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డె నారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. **ఆదోని** సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేసి పోలీసుల నుంచి సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆయన సతీమణి కాప్రెల్ అరోరా గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందించేలా అధికారులు కృషి చేయాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. తహశీల్దార్ వెంకట లక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, వలీబాష, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య పాల్గొన్నారు. ఆదోనిలోని నెహ్రూ స్మారక పురపాలక ఉన్నత పాఠశాలలో ఆంధ్ర బాలికల ఎన్‌సిసి అధికారిణి పరిమళ ఆధ్వర్యంలో ఎన్‌సిసి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రధానోపాధ్యాయులు హలీం సిద్ధికి జెండా ఊపి ప్రారంభించారు. శ్రీనివాస్ భవన్, భీమా, ఎమ్మిగనూరు సర్కిల్ మీదుగా తిరిగి పురపాలక మైదానానికి చేరుకుంది. ఎన్‌సిసి అధికారులు అనిల్ కుమార్, సుధాకర్, ఉపాధ్యాయులు ప్రహ్లాద, నాయక్, రామయ్య, కల్యాణి, శ్యామల పాల్గొన్నారు. ఆదోనిలోని అమరావతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఆదోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఛైర్మన్ బోయ శాంత జాతీయ జెండాను ఎగరవేశారు. మున్సిపాలిటీలో విధుల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, సిబ్బందికి, పట్టణంలోని ఆయా సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించిన సచివాలయ ఉద్యోగులకు సర్టిఫికెట్లు అందజేశారు. మున్సిపల్ సిబ్బందికి, పొదుపు మహిళలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. కౌన్సిలర్లు రఘునాథ్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వసీం, వైజి.బాలాజీ, లక్ష్మీదేవి, నాయకులు రామలింగేశ్వర యాదవ్, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ మేనేజర్ అనుపమ, మున్సిపల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, ఎంఇ నాగభూషణం రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్ రాజునాయక్, ఇంజినీర్లు కృపాకర్, రాజశేఖర్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హరినాథ్, మెప్మా అధికారి వీరారెడ్డి ఉన్నారు. అలాగే టిడిపి కార్యాలయం ముందు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాయకులు బుద్ధారెడ్డి, బసాపురం రామస్వామి, మాజీ ఎంపిటిసి రంగన్న, సున్నం బట్టి లక్ష్మన్న, కాశీ, వీరేష్ ఉన్నారు. ఆదోనిలోని సిటీ ప్రెస్ కాంపౌండ్‌లోని వారి కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు సూరం భాస్కర్ రెడ్డి, సౌదీ రావుఫ్‌లు జెండాను ఆవిష్కరించారు. మాన్వి దేవేంద్రప్ప, సాంబగల్ ఫక్రుద్దీన్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, సోమశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, శ్రీనివాసులు, మల్లేశ్వరప్ప, కారుమంచి, నారాయణపురం షేక్షావలీ, సలకలకొండ శీన, మద్దికెర రామకృష్ణ, ఎమ్.డి.హుస్సేన్, బద్రి స్వామి, జగదీష్, బద్రి, మదిరె గోవిందు, తిక్కన్న, తిమ్మప్ప, షేకన్న, బసవరాజ్, నాగరాజ్, దచప్ప, వీరప్ప, రాజు, పుల్లన్న, శ్రీనివాస్ ఉన్నారు. **కౌతాళం** ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అమ్రేష్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి పాల్ దినకరన్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డిలు జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సుబ్బరాజు, మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాదచారి, జడ్‌పిటిసి రాధా ప్రియదర్శిని, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, ఉప సర్పంచి తిక్కయ్య, చౌదరి బసవరాజ్, అవతారం, అబ్దుల్ సమద్, ఎపిఒ జుబేర్ అహ్మద్ హాజరయ్యారు. స్థానిక ప్రతిభ హైస్కూల్‌లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ సయ్యద్ దూద్‌బాషు, సెక్రటరీ మైనుద్దీన్ పాల్గొన్నారు. **చిప్పగిరి** మండల కార్యాలయంలో ఎంపిపి జూటూరు హేమలత జెండాను ఆవిష్కరించగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ జెండా ఆవిష్కరించారు. పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ రమేష్ బాబు, చిప్పగిరి సచివాలయంలో ఎంపిపి హేమలత, జడ్‌పిటిసి విరుపాక్షి, సర్పంచి గోవిందరాజులు జెండాను ఆవిష్కరించారు. నేమకల్లులో హాజీ మాలింగ్ బాబా పాఠశాలలో విద్యార్థులు వేసిన జాతీయ నాయకుల వేషధారణ ఆకట్టుకుంది. విజయ్ విటల్ పాఠశాలలో కరస్పాండెంట్ యూసుఫ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఒ కొండయ్య, ఇఒఆర్‌డి సంజన, ఎపిఒ మాధవ శంకర్, డిప్యూటీ తహశీల్దార్ గుండాల నాయక్, ఎఎస్ఐ నజీర్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం, ఉపసర్పంచి పెద్ద పెద్దయ్య, ఎంపిటిసి ధర్మేంద్ర పాల్గొన్నారు. **దేవనకొండ** మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపిపి లక్ష్మీదేవి, తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ వెంకటేష్ నాయక్, జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాలలో జడ్‌పిటిసి కిట్టు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి రంగలక్ష్మి, పోలీసు స్టేషన్, ఎఫ్ఆర్ హైస్కూల్‌లో ఎస్ఐ భూపాలుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు కాకర్ల శాంతి కుమార్, ఎంపిడిఒ గౌరీ దేవి, ప్రయివేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు రఘు, ఉచ్చీరప్ప, కృష్ణమూర్తి, ముజీ, అలిపీరా, సుధాకర్, జ్ఞానేశ్వర్, జగదీష్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)** మండలం బనవాసి గురుకుల పాఠశాల బాలికల విభాగంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ కె.స్వర్ణలత, ఉపాధ్యాయులు డి.హమీద్, సుధాకర్, విక్టర్, సామ్రాజ్యం, ప్రభావతి, పాండురంగ, ఉమా, అబీదా, రామాంజినేయులు పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** ఆర్ట్స్ కళాశాల, భీమా కళాశాల, తహశీల్దార్, ఇస్వి పోలీసు స్టేషన్, తాలూకా, పెద్దతుంబలం పోలీసు స్టేషన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మండల వ్యవసాయ ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో జెండాను ఎగురవేశారు. ఎంఇఒలు శివ రాములు, శ్రీనివాసులు, ఎంపిడిఒ గీతవాణి, జడ్‌పిటిసి అరుణమ్మ, ఎంపిపి పద్మావతి పాల్గొన్నారు. **హోళగుంద** మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి నూర్ జాన్ బీ జెండాను ఎగరవేశారు. **ఆస్పరి** తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ వరప్రసాద్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ఉమాదేవి, జడ్‌పిటిసి దొరబాబు, సచివాలయం వద్ద సర్పంచి మూలింటి రాధమ్మ, జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ కార్యాలయం వద్ద ఛైర్మన్ గోవర్ధన, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎఒ నరేంద్ర కుమార్, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఇఒ రాజేంద్రప్రసాద్, ప్రభుత్వాస్పత్రి వద్ద డాక్టర్ రఘురాం రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, పశు వైద్యశాల వద్ద ఎడిఎ వెంకటసుబ్బయ్య, స్త్రీ శక్తి భవనం వద్ద మహిళా సమాఖ్య అధ్యక్షులు భాగ్యమ్మలు జెండాను ఎగురవేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, చాక్లెట్లు, బిస్కెట్లు, మిఠాయిలు పంచి పెట్టారు. వైసిపి మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు, మండల కన్వీనర్ పెద్దయ్య, సిఇఒ అశోక్, నాయకులు తిమ్మప్ప, ప్రకాష్ పాల్గొన్నారు. అలాగే విజేత స్కూల్‌లో ఎంఇఒ రాజేంద్రప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గతేడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మల్లేష్ ఆధ్వర్యంలో ఎంఇఒ చేతుల మీదుగా నగదు పురస్కారాన్ని అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు ఖలీదు 500 మార్కులకు పైగా సాధించిన నలుగురు విద్యార్థులకు వెండి ఉంగరాలు బహుకరించి ప్రోత్సహించారు. ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి నసురుద్దీన్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి హైమావతి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వేణుగోపాల్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ తిమ్మారెడ్డి, ఎపి మోడల్ పాఠశాలలో ప్రిన్సిపల్ షాహినా పర్వీన్ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎపి మోడల్ పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జీనియస్ గ్లోబల్ పాఠశాల కరస్పాండెంట్ గురజాల గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు ఎస్ఐ తిమ్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు ధరించిన స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. **హాలహర్వి** తహశీల్దార్ కార్యాలయంలో మల్లికార్జున మొక్కలు నాటి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఆంథోని, పోలీసు స్టేషన్‌లో నాగేంద్రలు జెండాను ఆవిష్కరించారు. **కోసిగి** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రుద్ర గౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఈరన్న, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి అయ్యమ్మ, ఆర్లబండ సహకారం సంఘం కార్యాలయంలో సొసైటీ ఛైర్మన్ నాడిగేని నరసింహులు, మార్కెట్ యార్డులో ఛైర్మన్ మఠం శరణమ్మ, సెబ్ స్టేషన్‌లో సిఐ సృజన్ బాబు, సిఐ కార్యాలయంలో సిఐ ఎరిషావలీ, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సతీష్ కుమార్ జెండాను ఎగరవేశారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని వీవర్స్ కాలనీలో శ్రీరామ విద్యా నికేతన్‌లో నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జీ మాదుగుండు ఈరన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. అతిథులుగా వైస్ ఛైర్మన్లు మంజునాథ, ఛాయా విఠోబా, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ్ కుమార్, అగ్రికల్చర్ సెక్రటరీ లక్ష్మీకాంత్ పాల్గొన్నారు. నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రకాష్ రావు, కనికే చిన్న నరసింహులు, శ్రీరామ విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు హేమలత పాల్గొన్నారు. ఎల్ఐసి కార్యాలయంలో ఎల్ఐసి అడ్మినిస్ట్రేటివ్ అధికారి, బ్రాంచి ఇన్‌ఛార్జీ మహేష్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఎల్ఐసి ఏజెంట్లకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారిని మెడల్స్‌తో సన్మానించారు. అనంతరం బ్రాంచ్ కార్యాలయ ఆవరణంలో, బ్రాంచి మేనేజర్ నివాస ఆవరణలో మొక్కలు నాటారు. విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ అధికారి దస్తగిరి, సిబ్బంది గోవర్ధన్, మురళీ, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, బ్రాంచి ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలోని కల్లుకుంట గ్రామంలో వివేకానంద యుపి స్కూల్‌లో సర్పంచి డాక్టర్ ఇస్మాయిల్, సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న గౌడ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. సర్పంచి చిలకలడోన లక్ష్మన్న, ఉప్పర విజయ్ కుమార్, అసాన పీరా పాల్గొన్నారు.


ఆదోనిలో జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్, ఛైర్మన్


ఆదోనిలో జెండాను ఆవిష్కరిస్తున్న మీనాక్షి నాయుడు


కౌతాళం ప్రతిభ హైస్కూల్‌లో...


చిప్పగిరిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న జడ్‌పిటిసి, నాయకులు


దేవనకొండలో జెండాను ఎగుర వేస్తున్న ఎంపిపి లక్ష్మీదేవి


ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న ఈరన్న


గోనెగండ్లలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపిపి


ఆస్పరిలో....


ఆదోని సబ్ కలెక్టర్





జిల్లా ఎస్‌పి రఘువీర్ రెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్ బహూకరిస్తున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

- జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అంజాద్ బాషా
- జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా భావించి, వేటినీ విస్మరించకుండా రెండిటికీ అధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రభుత్వం కీలక భూమిక పోషిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి షేక్ అంజాద్ భాషా పేర్కొన్నారు. పురుడు పోసుకున్న జిల్లా అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే అన్ని వర్గాల కృషి చాలా అవసరమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అన్ని విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలో పిఎస్‌సి, కెవిఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వేడుకగా, కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ గావించి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఎఎస్‌పి వెంకట రాముడులతో కలిసి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెరేడ్ మైదానాన్ని పరిశీలించారు. అనంతరం వివిధ ప్లాటూన్లు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పుట్టి పెరిగి ఈ ప్రాంత ప్రజల్లో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి కలిగించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, గోసాయి వెంకన్న, వడ్డే ఓబన్న, నంద్యాల కాదర్ బాద్ నర్సింగరావు, ఆంధ్రతిలక్ గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, యాళ్ళూరి స్వామిరెడ్డి, పెండేకంటి వెంకటసుబ్బయ్య, బివి సబ్బారెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, గామాగో వంటి మహనీయులందరికీ ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించాలన్నారు. ఉద్యాన పంటల అభివృద్ధిలో భాగంగా



జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఎఎస్‌పి

జిల్లాలో నూతనంగా పామ్ ఆయిల్ సాగు విస్తీర్ణం కోసం ఒక్కో రైతుకు ఒక హెక్టార్‌కి 71 వేల రూపాయల రాయితీతో వెయ్యి హెక్టార్లను లక్ష్యంగా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 5 వేల హెక్టార్లలో బిందు, తుంపర సేద్యం అమలు చేయడానికి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో 50 ఎకరాల విస్తీర్ణంలో రూ. 475 కోట్లతో నూతన మెడికల్ కళాశాల నిర్మాణం పనులు పూర్తి దశకు చేరుకున్నాయని చెప్పారు. శ్రీశైల జలాశయంలో నీటి లభ్యతను బట్టి ఈ ఏడాది కెసి కెనాల్ కింద 1 లక్షా 75 వేల 388 ఎకరాలకు, ఎస్‌ఆర్బిసి కాలువల ద్వారా 1 లక్ష 31 వేల 450 ఎకరాలకు, తెలుగు గంగ ప్రాజెక్టు కింద 1,01,600 ఎకరాలకు, సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4900 వేల ఎకరాలకు, 38 ఎత్తిపోతల పథకాల ద్వారా 38,647 ఎకరాలకు, శివభాష్యం ప్రాజెక్టు కింద 6 వేల ఎకరాలకు, హెచ్‌ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా 43,304 ఎకరాలకు సాగునీటిని అందించనున్నామన్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు అతిధులు ప్రశంసా పత్రాలు అందచేశారు. అంతకుముందు డిఆర్‌డిఎ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్, హౌసింగ్, వ్యవసాయం, స్త్రీ సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యాన, రవాణా, సూక్ష్మ సేద్యం, సివిల్ సప్లైస్, అగ్నిమాపక తదితర శకటాలను ప్రదర్శించారు. అలాగే సంబంధిత శాఖలు ప్రదర్శించిన ఎక్సిబిషన్ స్టాళ్లను అతిధులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించిన పాఠశాల విద్యార్థులకు, శకటాల ప్రదర్శనకు బహుమతులు అందచేశారు. ఈ వేడుకల్లో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, తోగూరు ఆర్థర్, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, డిఆర్ఒ పుల్లయ్య, పట్టణ ప్రముఖులు, వివిధ శాఖల **(మిగతా 6వ పేజీలో..)**

జిల్లా ఎస్‌పికి ఇండియన్ పోలీస్ మెడల్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి 2021లో ఇంటెలిజెన్స్ విభాగంలో చేసిన సేవలకు గుర్తుగా ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికైయ్యారు. మంగళవారం విజయ వాడలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇండియన్ పోలీస్ మెడల్‌ను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా ఎస్‌పి అందుకున్నారు. ఇండియన్ పోలీస్ మెడల్ జిల్లా ఎస్పీ అందుకోవడం పట్ల పలువురు పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

మండ్లెం గ్రామ వాసికి శౌర్య పతాకం

నందికొట్కూరు : జూపాడుబంగ్లా మండలం లోని మండ్లెం గ్రామానికి చెందిన గ్రేహౌండ్ కానిస్టేబుల్ సయ్యద్ హబీబుల్లా ముఖ్యమంత్రి చేతుల మీదుగా శౌర్య పతకం అందుకున్నారు. ఈ పతకం రావడం సంతోషంగా ఉందని సయ్యద్ హబీబుల్లా హర్షం వ్యక్తం చేశారు.

బాల్యం.. బడికి దూరం..

- అధికమైన బడి బయట చిన్నారులు
- కానరాని ప్రయోజనం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

బాల్యం బడికి దూరమవు తోంది. ఎంతోమంది చిన్నారులు చదువుకు దూరంగా ఉంటున్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వారిని పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనిపై పలు మార్లు జిల్లా కలెక్టర్లు సమీక్షలూ నిర్వహించారు. అయినా ప్రయోజనం కానరావడం లేదు...

ఇప్పటి వరకు నంద్యాల జిల్లాలో 596 మంది పిల్లలు బడికి దూరంగా ఉన్నట్లు అధికారులు లెక్కలు తేల్చారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని వాలంటీర్ల ద్వారా వారిని గుర్తించారు. వీరి ఇంటి సమీపంలోని బడుల్లో చేర్చాలని ప్రభుత్వం నుంచి జిల్లా విద్యాశాఖకు ఆదేశాలు అందాయి. అయినా ప్రయోజనం కనిపించడం లేదు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటం ప్రధాన కారణమైతే, తల్లిదండ్రులు నిరక్షరాస్యులు కావడం మరో కారణమని సర్వేలో వెల్లడైంది. దీంతోపాటు సమాజంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు చిన్నారుల చదువుపై ప్రభావం



చూపుతున్నాయని విద్యావేత్తలు పేర్కొంటు న్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయడంతో పాటు చదువుకోవడం వల్ల కలిగే లాభాలను శివారు ప్రాంతాలు, పేద కుటుంబాలు నివాసముంటున్న ప్రదేశాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ఉందని అధికారులు సూచనలు ఇచ్చినట్లు సమాచారం. నంద్యాల జిల్లాలో 5వ తరగతి పూర్తి చేసుకొని 6వ తరగతిలో చేరకుండా సుమారు 985 మంది దూరంగా ఉన్నట్లు సమాచారం. నంద్యాల జిల్లా వెలుగోడులో 6, శ్రీశైలం 5, ఉయ్యాలవాడ 3, ప్యాపిలి 4, మిడుతూరు 3, చాగలమర్రి, గడివేముల, గోస్పాడు, కోవెల కుంట్ల, పగిడ్యాల, పాములపాడు, శిరివెళ్ల మండలాల్లో ఒక్కొక్కరు బడికి దూరంగా ఉన్నట్లు అధికారులు లెక్కలు తేల్చారు.

యువత పోరాటాల్లోకి రావాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల

దేశ భవిషత్తును కోరుతూ యువత పోరాటాల్లోకి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ కోరారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు, ప్రయివేట్, వ్యాపార సంస్థలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎందరో త్యాగ ఫలితంగా వచ్చిన స్వతంత్ర ఫలాలు కొందరికే అందుతున్నాయని అన్నారు. 76 సంవత్సరాల నుండి పేదల జీవితాల్లో మార్పు లేదని, ప్రాంతీయ అసమానతలు కొనసాగుతున్నాయని తెలిపారు. నేటి కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా దేశంలో మతోన్మాద చర్యలు పెరిగి పోయాయని, ముఖ్యంగా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. దేశ భవిషత్తును కోరుతూ యువత పోరాటాల్లోకి రావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మద్దులు, నాగరాజు, నరసింహ, లక్ష్మణ్, రామరాజు తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** స్వాతంత్ర్య ఫలాలు అందరికీ దక్కాలని రిటైర్డ్ తాసిల్దార్ పి.రామకృష్ణుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసురత్నం అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందర జాతీయ జెండాను రిటైర్డ్ తహశీల్దార్ పి రామకృష్ణుడు ఆవిష్కరించారు. పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు డాలు వెంకటేశ్వర్లు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్, నాయకులు శివమ్మ, షేక్ ఇస్మాయిల్ డి రామ్ నాయక్ జి నాగేశ్వరరావు, చందా వారి వెంకటేశ్వర్లు, ఎపి రైతు సంఘం మండల అధ్యక్షులు మా భాష, కార్యదర్శి వీరన్న, వాకిటి పేట కౌలు రైతు సంఘం నాయకులు అశ్రఫ్ అలీ, తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడు, లింగాల గ్రామాలలో రైతు సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. జిల్లా నాయకులు రామేశ్వరరావు, మండల నాయకులు వెంకటేశ్వరరావు, ఎస్ఆర్ రమణ, సామన్నలు మాట్లాడారు. రమణమ్మ, బాల యేసు, రంగస్వామి, అంజలి, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** ఎపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా సహాయ పిక్కిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జాతీయ జెండాను వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరరావు ఆవిష్కరించారు. వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి పి పక్కిర్ సాహెబ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెస్తరాజు, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగన్న, ఆంజనేయులు, రామకృష్ణ, వ్యకాసం మండల నాయకులు కొణిదెల వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దక్కకుమార్, మహిళా సంఘం మండల నాయకురాలు ఎస్‌బిబి జయరాణి, రజియా, తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు:** పట్టణంలో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్ అవిష్కరించారు. యాదాటి నాగేంద్రుడు అధ్యక్షతన జరిగిన ఈసభలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్, సర్పంచ్ వేల్పుల జయపాల్, సిఐటియు నాయకులు మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. **మహానంది :** మండలంలోని గాజులపల్లె సినిమా హాల్ సెంటర్ వద్ద ఎపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు జెండా ఎగురవేశారు. వ్యకాసం నాయకులు కోటకొండ భాష, మద్దిలేటి, రమణ తదితరులు పాల్గొన్నారు.



నంద్యాల : మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్



ఆత్మకూరు : మాట్లాడుతున్న రిటైర్డు తహశీల్దార్, నాయకులు



వెలుగోడు : మాట్లాడుతున్న రైతు, వ్యకాసం నాయకులు

యథేచ్ఛగా విద్యుత్ ఉత్పత్తి

- శ్రీశైలం జలాశయంలో క్రమంగా తగ్గుతున్న నీటి మట్టం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్తు కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని యథేచ్ఛగా వాడుతుండడంతో క్రమంగా నీటి మట్టం తగ్గుతోంది. శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతం నుండి నీటి ప్రవాహం నిలిచి పోవడం, తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తు ఉత్పత్తితోపాటు శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కూడా నీటిని వాడుతున్నారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు జలాశయం నీటిమట్టం 862.70 అడుగులకు చేరుకుంది. నీటి నిల్వ సామర్థ్యం 114.4888 టీఎంసీలుగా నమోదయింది. తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్తు కేంద్రంలో గడచిన 24 గంటలలో



12,732 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ 6.595 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని, శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 2,400 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులర్‌కు 12,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



యువకులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి

యువత క్రీడల్లో రాణించాలి : వైసిపి

ప్రజాశక్తి - బనగానపల్లె : యువత క్రీడల్లో రాణించాలని వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి పట్టణానికి చెందిన క్రేజీ బాయ్స్ టీమ్, మండలంలోని అప్పలాపురం, జిల్లేళ్ళ టాల టీమ్, చిన్నరాజు పాలెం తాండా, సాదు కొట్టం, పాతపాడు, అవుకు మండలం అవుకు పట్టణ టిల్లు టీమ్, మంగంపేట తాండా, బేలుం డిష్ టీమ్,అవుకు, మర్రి కుంట తాండా, సంజామల మండలం అక్కంపల్లి, ముదిగేడు గ్రామాలకు చెందిన యువతకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి ఉచితంగా క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆత్తార్ జాహిద్ హుస్సేన్, జిలెల్ల శంకర్ రెడ్డి, పొందుగల హరీష్ రెడ్డి, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి - పగిడ్యాల : పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం అదే గ్రామానికి చెందిన సుధాకర్ గౌడ్ మంగళవారం రూ 50 వేలు విరాళం అందజేశారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల వేదిక మీద జడ్పిటిసి పుల్యాల దివ్య, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, దాత సుధాకర్ గౌడ్ చేతుల మీదగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావుకు అందజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం విరాళం ఇచ్చిన సుధాకర్ గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుభాన్, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, పాఠశాల సిబ్బంది తోకల పితామరెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయులకు విరాళాన్ని అందజేస్తున్న సుధాకర్ గౌడ్

కెసికి నీటి విడుదల చేయాలి

- రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు డిమాండ్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

హంద్రీనీవా నుండి కేసికి నీటి విడుదల చేసి ఎండిన పంటలను కాపాడాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు అధికారులను కోరారు, మంగళవారం భరత్ కాంప్లెక్స్‌లో రైతు, వ్యకాసం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులు వర్షాలు కురవడంతో వివిధ రకాల పంటలు సాగు చేయడం జరిగిందన్నారు. వర్షాలు కురవకపోవడంతో సాగు చేసిన పంట లు కాస్త ఎండిపోతున్నాయని రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. సుంకేసుల నుంచి కేసీ కెనాల్ కు నీటిని విడుదల చేయాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆగస్టు నెల వచ్చిన నీటి విడుదల చేయడం లేదన్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ హంద్రీనీవాకు చేరిన ఈ నీటిని విడుదల చేయడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహ రించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అధికారులు, ప్రజాప్రతి నిధులు వెంటనే స్పందించి తక్షణమే కేసీకి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శ్రీశైలం డ్యాం కు పూర్తి స్థాయిలో నీరు చేరకముందే తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పేరుతో నీటిని వాడుకుంటున్న, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడం లేదని ప్రాజెక్టు నీరును తెలంగాణ ప్రభుత్వం ఇలా వాడుకోవడం వల్ల రైతాంగం రాబోయే రోజుల్లో త్రివరంగ నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. బుధవారం సాయంత్రం లోపు కేసీకి నీటిని విడుదల చేసి ఎండిపోయిన పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని అన్నారు. కేసీకి నీటిని విడుదల చేయకపోతే రైతు , వ్యాకాస ఆధ్వర్యంలో రైతులను, ప్రజలను సమీకరించి గురువారం ముచ్చుమరి నుండి కేసీకి నీటిని విడుదల చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు , వ్యాకాస జిల్లా నాయకులు పి వెంకటేశ్వర్లు, పి పకీర్ సాహెబ్, బెస్త రాజు, మండల నాయకులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శేఖర్, నారాయణ, ఏసన్న, నరసింహుడు, పి లింగస్వామి, తదితర రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎ.రాజశేఖర్



విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్న నూకల వాసంతి

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలోని సరస్వతి విద్యాపీఠం స్కూల్లో స్కూల్ కార్యదర్శి నూకల వాసంతి 65 మంది విద్యార్థులకు దుస్తులను ఉచితంగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుండే మానవతా విలువలు, సామాజిక స్పృహ, తోటి వారికి సహాయం చేసే గుణాన్ని నేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బండారు లలిత, మేడం స్వరూప, గురుదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అర్చకుడు మృతి

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరంలోని భాస్కర నందీశ్వర ఆలయ అర్చకుడు రాధాకృష్ణ (58) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పుట్టాలమ్మ క్షేత్రం ఆలయ కార్యనిర్వాహణ అధికారి, రుద్రవరం భాస్కర నందీశ్వర ఆలయ ఇన్చార్జి ఈవో సాయి జయ చంద్రారెడ్డి అర్చకుడి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.15 వేల నగదు ఆర్థికసహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

చెస్ రాష్ట్ర పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి - నంద్యాల

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే 13 సంవత్సరాలలోపు ఓపెన్, బాలికల జిల్లా జట్టు క్రీడాకారుల ఎంపిక పోటీలను మంగళవారం జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహణలో స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఈ పోటీలను చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయిరోహిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులు ఏకాగ్రత, క్రమశిక్షణతో నిరంతరం సాధన చేస్తే విజయాలు లభిస్తాయన్నారు. నెరవాటి కృష్ణ సాయి రోహిత్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదరంగం పోటీలను తరచూ నిర్వహించడానికి సహకారం అందిస్తున్నామని, భవిష్యత్తులో కూడా క్రీడల నిర్వహణకు తమ వంతు సహకారం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నంద్యాల పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రనాలి, చదరంగం శిక్షకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇమామ్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజా చక్రవర్తి, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, శిక్షకులు పాల్గొన్నారు.



చదరంగం పోటీలు ప్రారంభిస్తున్న డాక్టర్ జి.రవికృష్ణ

పండ్లు, బిస్కెట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

స్థానిక ఉప కారాగారంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొనీ ఖైదీలకు ఆళ్లగడ్డ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు రమణయ్య, ఉపాధ్యక్షులు మురళీధర్ గౌడ్, కార్యదర్శి శివప్రసాదరావుల ఆధ్వర్యంలో పండ్లు, బిస్కెట్లు అందజేశారు. కార్యక్రమంలో సబ్ జైలర్ సెల్వంత్, న్యాయవాదులు వెంకటయ్య, సుబ్బయ్య, హృషికేశ్ రెడ్డి, కోశాధికారి తిరుపాల్ రెడ్డి, తోట నరసయ్య, ఖాజా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



ఆళ్లగడ్డ : మాట్లాడుతున్న న్యాయవాదులు

అనాథ వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె హోటల్స్ అసోసియేషన్ తరపున స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రియదర్శిని మహిళా మండలి వృద్ధాశ్రమంలో అనాధ వృద్ధులకు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హోటల్స్ యూనియన్ అధ్యక్షులు హైదర్ అలీ ఖాన్, హిందుస్థాన్ హోటల్ యాజమాన్యం ప్రసాద్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవ చేసే గుణాన్ని అవలర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రియదర్శిని మహిళా మండలి వృద్ధాశ్రమం చైర్మన్ మహేంద్ర, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బనగానపల్లె : వృద్దులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేస్తున్న దృశ్యం

వైసిపికి మెజారిటీ వచ్చేలా కృషి : చల్లా

ప్రజాశక్తి - అవుకు : రానున్న ఎన్నికల్లో అవుకు మండలంలో వైసిపికి తిరుగులేని మెజారిటీ వచ్చేలా తనవంతు కృషి చేస్తానని ఆ పార్టీ యువ నాయకులు చల్లా విక్రాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం అవుకు పట్టణంలోని కొత్త కాలువ సమీపంలో నూతన పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో అవుకు మండలంలో వైసిపికి మెజారిటీ కొంతమేర తగ్గిన మాట వాస్తవమేనని, అయితే ఈసారి జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. మళ్లీ బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని గెలిపించుకుంటామని, మా వదినమ్మ చల్లా శ్రీలక్ష్మీ భగీరథ రెడ్డి సారథ్యంలో పార్టీ మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు.



మాట్లాడుతున్న చల్లా విక్రాంత్ రెడ్డి



మహిళలకు చెయ్యి వేసి చెబుతున్న బిసి ఇందిరమ్మ.

భవిష్యత్తుకు గ్యారెంటి టిడిపితోనే : బిసి ఇందిర

ప్రజాశక్తి - అవుకు

రాష్ట్ర భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందుకు గ్యారెంటీ చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమవుతుందని బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్ధన రెడ్డి సతీమణి బీసీ ఇందిర అన్నారు. మంగళవారం అవుకు మండలంలోని మంగంపేట గ్రామపంచాయతీ పరిధిలో భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ ఇందిర గ్రామానికి చేరుకోగానే మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికి పూలమాలలతో ముంచెత్తారు. అనంతరం ఆమె గ్రామ వీధులలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో టిడిపి మినిమేనిఫెస్టోను వివరించారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి -నందికొట్కూరు టౌన్

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం నాడు లింగం వీధి, పోలీస్ లైన్ నందు బి రామయ్య, బలుస భార్గవ తేజ ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడారు. అనంతరం వార్డు కౌన్సిలర్ మందడి వాణి గారు వార్డులో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అబ్దుల్ రవూఫ్, జె.సి.యస్ కన్వీనర్ అబూబక్కర్, వైసిపి నాయకులు మందడి రవింద్రారెడ్డి, సప్లయర్ సత్యనారాయణ, డి.రమేష్, మార్కెట్ రాజు, బోయ శేఖర్ తదీతరులు పాల్గొన్నారు.



వార్డులో మొక్కలు నాటుతున్న దృశ్యం

అన్నప్రసాద వితరణకు విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

భక్తుల కోసం దేవస్థానం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,01,116/-లను కృష్ణా జిల్లా చెందిన వి.శ్రీనివాసరెడ్డి పర్యవేక్షకులు ఎ. నాగరాజుకు మంగళవారం అందజేశారు. దాతలకు దేవస్థానం శేష వస్త్రాలను ప్రసాదాలను సంబంధించిన ధృవ పత్రాలను అందజేసినట్లుగా ఆలయ అధికారులు తెలిపారు.



నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

మణిపూర్ ఘటనపై నిరసన

ప్రజాశక్తి - చాగలమర్రి

మణిపూర్ సంఘటనపై స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సిబ్బంది, ఆరోగ్య,ఆశ కార్యకర్తలు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ మణిపూర్ బాధితులకు సంఘీభావంగా నిలబడాలని కోరారు. సిహెచ్ఓ రమణమ్మ,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్‌వైజర్లు ప్రమీలమ్మ సీతారాములు, తదితరులు పాల్గొన్నారు



ఎగరని జాతీయ జెండా

ప్రజాశక్తి - చాగలమర్రి

ప్రతి భారతీయుడు గౌరవించే పతాకం జాతీయ జెండా.ఆ నిబద్ధతకు శ్రద్ధాశక్తులతో నిర్వహించడం ప్రతి పౌరుడి బాధ్యత. అందులో ప్రభుత్వ అధికారిది ప్రత్యేక బాధ్యత. అయితే మండలంలోని ముత్యాల పాడు గ్రామంలో గల పశువైద్య కేంద్రంలో పశు వైద్యాధికారి గైర్హాజరే కాకుండా జాతీయ జెండా ఎగుర వేయకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పగిడ్యాలలో నా భూమి-నా దేశం

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాలలో మంగళవారం నా భూమి నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పిటిసి పుల్యాల దివ్య, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, ఎంపీడీవో వెంకట రమణ పగిడ్యాల గ్రామంలో నా భూమి నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటారు. ఎంఈఓ సుభాన్, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, ఏపీవో మద్దిలేటి, వైసిపి నాయకులు పల్లె సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు

అధికారుల సేవలకు ఉత్తమ అవార్డులు



మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

ప్రజాశక్తి - విలేకరులు

జిల్లా వ్యాప్తంగా మండల అధికారులు చేసిన సేవలకు, కృషికి గుర్తింపుగా నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి అంజాద్‌బాష, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, ఎఎస్‌పి వెంకటరాముడులు ఉత్తమ అవార్డులు, ప్రశంస పత్రాలను అందజేశారు.

నంద్యాల కలెక్టరేట్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ శేషులు, మద్దులేటిలు ప్రశంస పత్రాలు అందుకున్నారు. **ఆత్మకూరు** ఎస్సై కృష్ణమూర్తి, కొట్టాల చెరువు గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం దేబోరా, ఆత్మకూరు వ్యవసాయ ఏడిఏ ఆంజనేయులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

పగిడ్యాల ఏపిఎం శ్రీనివాసులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ గుండెపోగు రమేష్, **పాములపాడు** తహశీల్దార్ రత్న రాధిక, హెచ్‌డబ్ల్యుఓ అనిత, ఐకెపి వెలుగు ఏపీఎం అనురాధ, **బేతంచెర్ల** సిఐ ప్రియతమ్ రెడ్డి, కానిస్టేబుల్ గురు బాబు, శ్రీకాంత్, దస్తగిరి, **మహానంది** తహశీల్దార్ జనార్ధన్ శెట్టి, హౌసింగ్ ఇంజనీర్ వాసుదేవుడు, **నంద్యాల రూరల్** సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్, **ఆళ్లగడ్డ** సబ్ డివిజన్ పోలీస్ అధికారి బి.వెంకట రామయ్య, **అవుకు** ఎస్సై కె.జగదీశ్వర్ రెడ్డిలు ఉత్తమ అవార్డు అందుకున్నారు. **రుద్రవరం** ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, **బనగానపల్లె** మండల పరిషత్ కార్యాలయానికి ఉత్తమ అవార్డు లభించింది ఎంపీడీవో శివరామయ్య అవార్డును అందుకున్నారు.



ఆత్మకూరు : ప్రశంసా పత్రం అందుకుంటున్న ప్రధానోపాధ్యాయురాలు దేబోరా



పగిడ్యాల : ప్రశంసా పత్రం అందుకుంటున్న ఏపీఎం శ్రీనివాసులు



అవార్డు అందుకుంటున్న ఆళ్లగడ్డ డిఎస్పి వెంకటరామయ్య



పాములపాడు : ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న తహశీల్దార్



రుద్రవరం : ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి



బనగానపల్లె : ఉత్తమ మండల పరిషత్ ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంపీడీవో శివరామయ్య



మహానంది : ప్రశంసా పత్రం అందుకుంటున్న అధికారులు



అవుకు : ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఐ



నంద్యాల రూరల్: సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ లవన్న

విధుల పట్ల అవగాహన కల్పించాలి

- ఇఒ లవన్న

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానంలో పనిచేసే సిబ్బంది నిర్వర్తించాల్సిన విధుల పట్ల అవగాహన కల్పించాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న ఆయా సెక్షన్ అధికారులకు సూచించారు. మంగళవారం నాడు జరిగిన నెలవారి సమీక్ష సమావేశంలో ఇఒ మాట్లాడుతూ ప్రతిరోజు ముఖ ఆధారిత హాజ రును అనుసరించి వేతనాల బిల్లు రూపొందించడం జరుగుతుందని అన్నా రు. తనిఖీలలో సూచించబడిన చేపట్టిన చర్యల రిపోర్టులను ప్రతివారం కార్యాలయంలో అందజేయాలని సూచించారు. అనంతరం విభాగాల వారీగా సమీక్ష నిర్వహించారు. విభాగాధిపతులు ఆయా సెక్షన్‌ల జమా ఖర్చులను పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. వర్షాకాలం ముగిసేలోపు క్షేత్ర పరిధిలో అధిక సంఖ్యలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. దేవస్థానం పరిధిలో భవి ష్యత్తులో చేపట్టవలసిన పనుల గురించి ఇంజనీరింగ్ అధికారులతో చర్చిం చారు. ఇంజనీరింగ్ పనులలో పూర్తి నాణ్యతను పాటించాలని అదేవిధం గా సూచించిన సమయానికి పనులు పూర్తి చేయాలని సూచించారు.

అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

(5వ పేజీ తరువాయి..)

జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల :** పట్టణంలోని సిపిఐ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు రామాంజనేయులు ఎగురవేశారు. జిల్లా కార్యదర్శి రంగనాయుడు పాల్గొన్నారు. అలాగే భగత్ సింగ్ లైబ్రరీ ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో జాతీయ జెండాను సీనియర్ నాయకులు గండు మాధవరావు ఎగురవేశారు. భగత్ సింగ్ విగ్రహానికి విశ్రాంత ఎస్ ఐ సుబ్బయ్య పూలమాల వేశారు. సుఖదేవ్ విగ్రహానికి విశ్రాంత ఉపాధ్యాయులు కేశవరెడ్డి, రాజగురు విగ్రహానికి సింహాద్రి రామ్మూర్తి పూలమాల వేసి నివాళి అర్పించారు. ట్రస్ట్ సభ్యులు మాదాల శ్రీనివాసులు, డాక్టర్ నాగరాజు, ప్రముఖ న్యాయవాది పి.శ్రీనివాసులు, న్యాయవాది జివి రమణ, డాక్టర్ రామకృష్ణ రెడ్డి, తోట మద్దులు, భాస్కర్, నారాయణ, సీనియర్ పాత్రికేయులు పాశం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల లీగల్ :** స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో అడ్వకేట్స్‌కు నిర్వహించిన ఆటలపోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తతీయ ప్రైజ్‌లు మూడవ అదనపు జిల్లా జడ్జి వాసు, రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్‌లు ప్రదానం చేశారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కానాల విజయ శేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ డి.ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రఘు ప్రకాష్, స్పోర్ట్స్ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ యాగంటి పల్లె మద్దిలేటి యాదవ్, ట్రెజరర్ ఖాద్రి, లైబ్రరీ నందం బాబురావు, మహిళా రిప్రజెంటేడ్ రాజేశ్వరి, న్యాయవాదులు పాల్గొన్నారు. **అవుకు** మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీస్స్టేషన్లో ఎస్ఐ నరేంద్ర జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. **నంద్యాల రూరల్ :** మాస్టర్ పబ్లిక్ స్కూల్లో 2వ వార్డ్ కౌన్సిలర్ సాదిక్ భాష, స్కూల్ డైరెక్టర్ దస్తగిరి పర్ల జెండా ఆవిష్కరణ చేశారు. స్కూల్ కరస్పాండెంట్ హలీమా, విద్యార్థులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి మెజిస్ట్రేట్ కోర్టులో జడ్జి కిషోర్ కుమార్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వైసిపి నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల్లో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ మండల అధికారి సుబ్బారెడ్డి, డిఈ నాగ శ్రీనివాసులు, డిఈ ఉమాకాంత్ రెడ్డి, సిఐ తిమ్మారెడ్డి, ఎస్ఐ రామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గరుడ దీవెనమ్మ, కార్యదర్శి సుందర్ రాజు, వైస్ చైర్మన్ సన్నాల జనార్దన్ రెడ్డి, ఎంఇఒ స్వరూప, ఎంపిడిఒ మానసవీణ, మండల ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, ఈవో ఖలీల్, పోస్ట్మాస్టర్ మురళీకృష్ణ, వాణిజ్య విభాగం కార్యాలయంలో టిడిపి వానిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. **సంజామల :** మండల పరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షురాలు పోచ రమాదేవి, కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులో కెడిసిసి డైరెక్టర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రతాప్, తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మల్లికార్జున రావులు జెండాను ఎగురవేశారు. **మహానంది :** మండలంలోని తహశీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, మహానంది దేవస్థానం కార్యాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను అధికారులు ఎగురవేశారు. **ఆళ్లగడ్డ :** మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి జెండా ఎగురవేశారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు. తహశీల్దార్ హరినాథ్ రావు, డీఎస్పీ వెంకటరామయ్య, సిఐ రమేష్ బాబు, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, గ్రంధాలయ అధికారి అరుణ కుమారి, మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ చైర్మన్లు గంధం రాఘవరెడ్డి, నరహరిలు వారి కార్యాలయాల్లో, ఎస్.లింగందిన్నెలో సర్పంచ్ ఇరిగెల విశ్వనాథరెడ్డిలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. **అలాగే** పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హెచ్ఎం ఓబన్న, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి శంసుల్ హక్, ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ భాష, ఆళ్లగడ్డ కోఆర్డినేటర్లు చాకలి పుల్లయ్య, గంధం మల్లేశ్వర్ రెడ్డి, జనసేన పార్టీ కార్యాలయంలో తాలూకా నాయకులు మైలేరి మల్లయ్య, మాజీ సైనిక కార్యాలయంలో న్యాయవాది ఆవుల విజయభాస్కర్ రెడ్డి, కేపిజి, హెచ్‌పిఎం పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు అమీర్ భాష జెండాను ఆవిష్కరించారు. **రుద్రవరం :** మండలం కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు రవీంద్ర ప్రసాద్, ఎంపిపి బాలస్వామి, జడ్‌పిటిసి మాధవి, ఎస్సై శరత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె రూరల్ :** మండలంలోని పలుకూరులో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రామేశ్వర రెడ్డి, నందివర్గం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రామాంజనేయరెడ్డి, యాగంటి పల్లెలో యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ దొనపాటి యాగంటి రెడ్డి, సర్పంచ్ బండి వరలక్ష్మి, పాతపాడులో సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డిలు జాతీయ జెండా ఎగరవేశారు. **శ్రీశైలం :** శ్రీశైలంలోని దేవస్థానం పరిపాలన భవనం ప్రాంగణంలో ఇఒ లవన్న, అని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. **ఆత్మకూర్:** మున్సిపాలిటీ కార్యాలయం వద్ద చైర్మన్ డాక్టర్ ఆసియా జెండా ఎగురవేశారు.కమిషనర్ శ్రీనివాస్ రావు కోఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, ఎంపీడీవో మోహన్ కుమార్, ఏవో విష్ణువర్ధన్ రెడ్డి, తహశీల్దార్ ఉమాదేవి, డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీవో దాసు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి, సింగిల్ విండో కార్యాలయం కార్యక్రమంలో చైర్మన్ సురేష్, వైసిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగరాజు, నారాయణ హైస్కూల్ కరస్పాండెంట్ జి.రాజశేఖర్, పద్మావతి హైస్కూల్‌లో డైరెక్టర్ ఆశ, నలంద హైస్కూల్ నందు కరస్పాండెంట్ జాతీయ జెండా ఎగరేశారు. **పాములపాడు:** తహశీల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ సరోజినీ వర్జినియ జెండాను ఎగరవేశారు. మద్దూర్ సొసైటీ నందు చైర్మన్ కృష్ణారెడ్డి వేంపెంట సొసైటీ నందు చైర్మన్ పెద్ద వెంకటస్వామి, ఆయా గ్రామాలలో సర్పంచులు కృష్ణ వేణి, ఆవుల జయసుధ, మాణిక్యమ్మ, మేకల భాగ్యమ్మ ,నాయని సావిత్ర మ్మ, అత్తరునిస్తా, మంగమ్మ బాయ్, రామస్వామి ,వరప్రసాదరావు, చంద్రారెడ్డి, బాల మల్లేశ్వర్ రెడ్డి, లత సచివాలయాలలో జెండాను ఎగరవేశారు. **పగిడ్యాల :** మండలంలో జడ్పిటిసి పుల్యాల దివ్య, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** ఐటిడిఏ, తహసీల్దార్, జలవనరుల శాఖ, అటవీశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ, ప్రవేట్ విద్య సంస్థల కార్యాలయాల్లో జాతీయ పతాకం ఎగురవేశారు. **నందికొట్కూరు టౌన్** పట్టణంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. **కోర్టు ఆవరణంలో..** సీనియర్ సివిల్ జడ్జి ప్రియదర్శి త్రివర్ణ పతాకం ఎగురవేశారు. జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో సర్పంచ్ మాధవరం ప్రకాశం జెండా ఆవిష్కరించారు. **డోన్‌**లో పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హెచ్ఎం పద్మావతమ్మ అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా డోన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి హాజరయ్యి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే **తెలుగు యువత ఆధ్వర్యంలో** టిడిపి కార్యాలయంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. డోన్ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, యువ నాయకులు గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **గీత యోగాసన సంఘం ఆధ్వర్యంలో** యోగ గౌరవ అధ్యక్షులు సప్తశైల తిమ్మయ్య హాజరై జెండాను ఎగురవేశారు. **కొత్తపల్లి**లో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కుసుమలత, జడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ పెద్దన్న, వైద్యశాలలో వైద్యాధికారి వినోద్ కుమార్, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం పుల్లయ్య, ఎంఇఒ కార్యాలయంలో ఎంఈఓ శ్రీరాములు, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐలు బాబా ఫక్రుద్దీన్, వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి మహేష్, నాగంపల్లి సొసైటీలో సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచు లక్ష్మీదేవి, శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో కరస్పాండెంట్ వాసుదేవరెడ్డి, శ్రీసరస్వతి పాఠశాలలో కరస్పాండెంట్ మల్లయ్య, గ్రామాల్లో సర్పంచులు జెండా ఆవిష్కరణ చేశారు. **చాగలమర్రి**లో ఎస్ఐ రమణయ్య, తహసీల్దారు సుభద్రమ్మ, ఎంపిపి వీరభద్రుడు, జడ్‌పిటిసి లక్ష్మిదేవిలు జెండావిష్కరించారు. ముత్యాలపాడు గ్రామ సమీపంలో ఉన్న బర్డ్స్ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ పాల్ రాజారావు,హెచ్ఎం సింధూరలు జెండాను ఎగుర వేసి, 400 మీటర్ల జాతీయ జెండాను ర్యాలీగా ప్రదర్శించారు. **బేతంచెర్ల** ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి, తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, ఎస్ఐ శివశంకర్ నాయక్ వారి కార్యాలయాల్లో జెండాలను ఎగురవేశారు. **బండి ఆత్మకూర్‌లో** మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, ఎస్సై మల్లికార్జున, తహశీల్దార్ కార్యాలయంలో రవికుమార్, ఆయా గ్రామాల్లో సర్పంచులు జెండాను ఎగురవేశారు.



జెండాలతో చిన్నారులు



నంద్యాల లీగల్ : జెండాను ఎగురవేస్తున్న జడ్జి



శ్రీశైలం : మాట్లాడ ఎతున్న ఇఒ లవన్న



ఆత్మకూర్ : జెండాను ఎగురవేస్తున్నడాక్టర్ ఆసియా



డోన్: గీత యోగాసన సంఘం ఆధ్వర్యంలో ..



చాగలమర్రి : నృత్యం చేస్తున్న చిన్నారులు



బేతంచెర్ల : జెండాను ఎగురవేస్తున్న దృశ్యం



బండి ఆత్మకూర్ : జెండాను ఎగురవేస్తున్న సర్పంచి



పాములపాడు: జెండాను ఎగురవేస్తున్న దృశ్యం



కొత్తపల్లి మండలంలో..



నందికొట్కూరు టౌన్: జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్



శ్రీశైలం : జెండాను ఎగురవేస్తున్న దృశ్యం





బనగానపల్లె : జెండాను ఎగురవేస్తున్న దృశ్యం



అవుకు మండలంలో..



నంద్యాల రూరల్ : జెండాను ఎగురవేస్తున్న దృశ్యం



బనగానపల్లె లో..





రుద్రవరంలో..